క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–03 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని బాగోగులు తెలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వారికి విద్య నేర్పిన గురువులు శ్రీనివాసరావు, విజయబాబు, రంగాచార్యులు, దయాకర్, రాములమ్మలను ఘనంగా సత్కరించారు. సాయంత్రం వరకు పాఠశాలలో వారి కుటుంబాలతో ఆటపాటలతో సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సైదుబాబు, మీరా సాహెబ్, మధు, ఉపేందర్, కృష్ణ, కవిత, స్రవంతి, తిరుపతమ్మ, రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా శివాలయం వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న పూజారులు

కొణిజర్ల: మండల కేంద్రం కొణిజర్లలోని శ్రీమన్ మహాదేవాలయం (శివాలయం) తృతీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేకువ జాము నుంచే స్వామికి ప్రత్యేక పూజలు, రుద్ర హోమం నిర్వహించారు. అనంతరం భజన మండలి వారి భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహిళలు పొంగళ్లతో ఆలయానికి వచ్చి స్వామికి సమర్పించి పూజలు చేశారు. స్వర్ణ రమేష్, వెంకటేశ్వర్లు, రవికిషోర్, రామారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆక్రమణలను సంబంధిత అధికారులు తొలగిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుంచి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రహదారులను వెడల్పు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దుకాణదారులు, భవన యజమానులు సహకరించాలని కోరారు.

సింహాద్రికి సన్మానం

చింతకాని: ఢిల్లీలో ఫిట్ ఇండియా ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన చెట్టిపోగు సింహాద్రిని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు కొండా గోపి శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రామారావు, యువమోర్చా నాయకులు గోపి, వంశీ, నారాయణ, హరికృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

కల్లూరురూరల్: మండలంలోని ఎర్రబోయినపల్లికి చెందిన టీడీపీ నాయకుడు పోట్రు వెంకటేశ్వరరావు ఈనెల 10న విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఈమేరకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం గ్రామంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాధాకృష్ణమూర్తి, చంద్రరావు, రంగారెడ్డి, ఎస్.కే.యాకూబ్అలీ, బైర్ల కాంతారావు, నత్యం పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతికి నివాళి



వెంకటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న రామనాథం

ఎర్రుపాలెం: టీడీపీ సీనియర్ నాయకుడు మర్రి వెంకటేశ్వర్లరావు(70) గురువారం రాత్రి మృతి చెందాడు. ఈయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ.. మృతి చెందాడు. శుక్రవారం కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ రామనాథం, మండల కమిటీ అధ్యక్షుడు దోమందుల సామేలు తదితరులు మృతదేహానికి నివాళి అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో గురిజాల సత్యనారాయణ, దేవరకొండ మోహన్రావు, ఎస్కె లాలు, ఎస్కె జానీ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, ఇస్మాయిల్, భాస్కరరావు, షేక్ హుస్సేన్, షాబాష్, వెంకటనర్సయ్య, బాజీ తదితరులున్నారు.

వేసవి భత్యం అందేనా..?

- రెండేళ్లుగా ఎదురుచూపులు
- నష్టపోతున్న ఉపాధి కూలీలు

ముదిగొండ: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు ఫిబ్రవరి నుంచి వేసవిలో అదనపు భత్యం అందించాల్సి ఉంటుంది. కానీ ఈ ఏడాది సాఫ్ట్‌వేర్ కారణంగా అందని పరిస్థితులు నెలకొన్నాయి. ఉపాధిహామీ పథకం మొదలైనప్పటి నుంచి రాష్ట్రం రూపొందించిన టీసీఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా కార్యక్రమాలు నిర్వహించారు. రెండేళ్ల క్రితం కొత్తగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ అమల్లోకి తెచ్చింది. 2022వరకు వానిని వినియోగించారు. ఇందులో వేసవి భత్యాలకు సంబంధించిన అవకాశం లేకుండా పోయింది. దీంతో ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు.

ఒక్కో నెల ఒక్కో మాదిరిగా..

వేసవిలో కూలీ శ్రమకు అదనంగా 20 నుంచి 30 శాతం వరకు పిబ్రవరి నుంచి జూన్ వరకు 5 నెలలు పాటు అదనపు భత్యం అందించేవారు. ఒక్కో నెలలో ఒక్కో విధంగా చెల్లించే వారు. వేసవిలో ఒక కూలీ 60శాతం పనిచేస్తే దానికి 20 నుంచి 30 శాతం వరకు కలిపి.. అంటే 80 నుంచి 90శాతం వరకు పని చేసినట్లుగా డబ్బులు చెల్లించేవారు. ఫిబ్రవరిలో 20శాతం, మార్చిలో 25శాతం, ఏప్రిల్, మే నెలలో 30శాతం, జూన్‌లో 20శాతం అదనపు భత్యం లభించేది. వేసవిలో అధిక ఉష్ణోగ్రత కారణంగా అధికంగా శ్రమించాల్సి ఉంది. చెమట అలసట కారణంగా పూర్తిస్థాయిలో పని చేయలేరు. ఈ కారణంగా అదనపు భత్యం చెల్లించేవారు. అయిదు నెలలు పాటు వేసవి భత్యం చెల్లించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు. అది రెండేళ్ల క్రితమే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే ప్రభుత్వం ఆదేశిస్తే నమోదు చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

అధిక పనిదినాలు వేసవిలోనే..

ముదిగొండ మండలంలోని అధిక కుటుంబాలు ఉపాధిహామీ పథకం పనులే ఆధారంగా ఉన్నారు. యాసంగి వ్యవసాయ పనులు పూర్తి కాగానే వేసవిలో ఎక్కువ మంది ఉపాధి పనులకు హాజరువుతున్నారు. ఏప్రిల్ 1 నుంచి జూన్ వరకు అధిక మంది ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారు. నిత్యం



గోకినేపల్లిలో పని చేస్తున్న ఉపాధి కూలీలు (ఫైల్)

దాదాపు వేలాది మంది పనులు కూలీ పనులకు వస్తున్నారు. వీరికి ప్రతి రోజు రూ.240 వరకు కూలీ పడే అవకాశాలు ఉన్నాయి. కొంత మందికి రూ.100 నుంచి రూ.150 వరకు వస్తుంటాయి. కూలీలకు రెండేళ్ల క్రితం వేసవి భత్యం అదుకుంది. ప్రస్తుతం చెల్లించే అవకాశం లేకపోవటంతో కూలీలు ఇబ్బందులు పడతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వేసవిలో ఒక్కో కూలీకి ప్రతిరోజు రూ.40 నుంచి రూ.60 వరకు తగ్గే అవకాశం ఉంది.

పథకం అమలు ఇలా..

ముదిగొండ మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో మొత్తం 5,685 మంది కుటుంబాలకు 9వేల జాబ్‌కార్డులు కలిగి ఉన్నారు. వీరిలో ప్రతి ఏటా దాదాపు 7,900 మందికి పైగా ఉపాధి కూలీ పనులును సద్వినియోగం చేసుకుంటున్నారు. గత ఏడాది వేసవిలో 65శాతం మంది పనులకు వచ్చారు. యాసంగి పనులు ప్రారంభం కాగానే కొంత మంది ఈ సీజన్‌లో కూలీల సంఖ్య కొంత తగ్గింది. ప్రస్తుతం అలవెన్స్‌లు తీసేశారనే సమాచారం తెలిస్తే ఇంకా కూలీల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. పథకం విజయవంతం కావాలంటే, ఎర్రటి ఎండలో పనికి వెళ్లే కూలీలకు అలవెన్స్ లు ఇవ్వకపోతే ఎలా సాధ్యమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కొత్త సాఫ్ట్‌వేర్‌లో అవకాశం లేదు..



కొత్త సాఫ్ట్‌వేర్‌లో వేసవి అలవెన్స్‌ల ఆప్షన్ లేదు. రెండేళ్ల నుంచే రద్దు చేశారు. అధికారులు నుంచి ఏమైనా ఆదేశాలు వస్తే నమోదు చేస్తాం. ఉపాధిహామీ పథకం పనులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. అడిగిన ప్రతీ ఒక్కరికి పని కల్పించే విధంగా పనులు గుర్తించాం. కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.
– రంగనాయకమ్మ, ఏపీఓ

పథకం రద్దు చేసేందుకే..



ఉపాధిహామీ పథకం అందరి సమష్టికృషితో వచ్చింది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కు. చట్టం ప్రకారమే పథకాన్ని అమలుచేయాలి. కూలీల శ్రమను దోచేందుకు, పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి భత్యాన్ని అమలు చేయాలి, లేకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తాం. – ఇరుకు నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కోకన్వీనర్

పచ్చిరొట్ట సాగుతో అధిక దిగుబడులు



కల్లూరురూరల్: జీలుగు విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏఓ రూప

కల్లూరురూరల్/వేంసూరు: పచ్చిరొట్ట సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారిణి ఎం.రూప పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెన్నూరు సొసైటీ పరిధిలో రావికంపాడు, లింగాల, ఎర్రబోయినపల్లి, వాచ్యనాయక్ తండ, చంద్రుపట్ల గ్రామ రైతులకు జీలుగులను పంపిణీ చేశారు. అదే విధంగా వేంసూరు, పల్లెవాడ సొసైటీలో రైతులకు తహసీల్దార్ ఎంఏ రాజు, ఏఓ రామ్మోహన్ జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పు తగిన జాగ్రత్తలు పాటించడంతో పాటు రశీదులను, సంచులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. పంటల సాగు రసాయల వాడం తగ్గించి, సేంద్రియ వైపు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అదించిన పచ్చిరొట్ట విత్తానాలను సద్వినియోగం చేసుకోని సాగు చేస్తే పంట పోలాల్లో భూసారంతో పాటు ఆదాయం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్కె కైసర్‌బీ, కావ్య, అనుష, రీమా, అక్షర, సీఈఓలు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కల్లూరు సొసైటీ సీఈఓ దేవరపల్లి మురళీ, రైతులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటేనా..

- మరమ్మతులకు నోచుకోని సోలార్ లైట్లు
- అంధకారంలో వీధులు

సత్తుపల్లిటౌన్: సింగరేణి ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. కొద్ది రోజులకే లైట్లు మొరాయించటంతో వీధుల్లో అంధకారం ఏర్పడింది. లైట్ల మరమ్మతుల కోసం సింగరేణి అధికారులు తీసుకెళ్లి రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడంతో ఆయా ప్రాంతాల్లో చీకట్లు అలుముకున్నాయి. రాత్రి వేళల్లో వీధుల్లోకి రావాలంటే భయపడాల్సి వస్తోందని.. పాములు, విషకీటకాలు వీధుల్లో తిరుగుతుండటంతో లైట్లు లేకపోవటం వల్ల ప్రజలు రోడ్డు ఎక్కాలంటేనే జంకుతున్నారు. దీనికి తోడు పట్టణంలో దొంగతనాలకు అడ్డు అదుపూ లేకుండా పోయింది. మున్సిపల్ అధికారులు వీధుల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



కల్పతరు రోడ్డులో వెలగని సోలార్ లైట్లు

రైతు బాంధవుడు శేషగిరిరావు

తల్లాడ: రైతు సమస్యలపై నిరంతరం కృషి చేసిన రాయల శేషగిరిరావు సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో రాయల శేషగిరిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. శేషగిరిరావు మృతి పార్టీకీ, జిల్లాకి తీరని లోటన్నారు. రాయల శేషగిరిరావు ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, శ్రీనివాసరావు, ముvvా మురళి, చలపతిరావు, నాయుడు శ్రీను, లక్ష్మణ్‌రావు, ఇంజం కృష్ణార్జున్ తదితరులు పాల్గన్నారు.

నల్లమల గిరిప్రసాద్‌కు ఘన నివాళి

మధిర/కొణిజర్ల/సత్తుపల్లిరూరల్: నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు, నిరుపేదల సమస్యలపై పార్లమెంట్‌లో గళం వినిపించిన వ్యక్తి నల్లమల్ల గిరిప్రసాద్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రా బాబు, దొండపాటి రమేష్, దండు ఆదినారాయణ, బెజవాడ రవి తెలిపారు. కొణిజర్లలోని దొండపాటి భవన్‌లో, సత్తుపల్లిలో, మధిరలోని తొండల గోపవరంగ్రామంలో వారు గిరిప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించి.. జెండా ఎగురవేశారు. ఆయన ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. తన రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడుగా సీపీఐలో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ స్థాయిలో ఉప కార్యదర్శిగా, స్వాతంత్ర సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నత విలువలతో భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప నాయకుడు మనప్రాంతంలో జన్మించడం మధిర ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పేదలు, కష్ట జీవులు, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని, అలాంటి పోరాటాలు చేయటమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తడికమళ్ల యోబు, బనంపూడి ప్రభాకర్, కృష్ణ, వెంకటరావమ్మ, ధనమ్మ, పుష్ప, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ప్రసాద్, శ్రావణి, జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తోటపల్లి సీతారాములు, మండల నాయకులు తండుసోమయ్య, కాల్వకట్ల ప్రసాద్, తుప్పతి రామారావు, సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, మాజీ మండల కార్యదర్శి ఎంఏ రహీం, జిల్లాసమితి సభ్యులు ప్రకాశరావు, లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు శేషగిరి, రామానుజం, సత్యనారాయణ పాల్గొన్నారు.



మధిర: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక



శ్రీహర్ష

మధిర: ఇటీవల విడుదలైన ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మేడికొండ శ్రీహర్ష ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికై న విద్యార్థికి సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు అందిస్తారని ఆయన తెలిపారు. శ్రీహర్షని హెచ్ఎం.తోట నరసింహారావు, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వర రావు, కంచిపోగు ఆదాము,కిషోర్, రామిరెడ్డి, ఝెహోషువ, బాబురావు, కృష్ణయ్య, జ్యోతి ర్మయి, చైతన్య, రాణి అభినందించారు.

చర్యలు తీసుకోవాలి

కల్లూరు: మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంట 45ఏళ్లుగా నివాసముంటున్న పాతూరి కాంతమ్మ ఇంటి వద్ద గోడను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐసీసీ మండల అధ్యక్షుడు తేళ్ల ఎబినేజర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కల్లూరులో ఎబినేజర్, నాయకులు శుక్రవారం మాట్లాడుతూ.. సీమోను – కాంతమ్మ ప్రధాన రహదారి వెంట ఏళ్లుగా నివాసముంటున్నారని, సీమోను మృతి చెందాక కాంతమ్మ దేవుడి పరిచర్య కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ఆమె ఇంటిని ఖాళీగా చేయాలంటూ కొందరు బెదిరించి గోడను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఘటనకు బాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టి.నిర్మల్‌కుమార్, ధర్నాశి బాలరాజు, దాసరి డేవిడ్ రాజు, మోదుగు ఓనేసిము, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బిడ్డను గెలిపించండి



సత్తుపల్లి: బీమా చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు



బోనకల్: మాట్లాడుతున్న హరీశ్‌రావు

సత్తుపల్లి/బోనకల్: కష్టమంటే ఏమిటో తెలిసిన రైతు బిడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మీరు ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సత్తుపల్లిలోని స్థానిక ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పాల్గొన్నారు. అదే విధంగా బోనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన మధిర నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని బాండ్ పేపర్‌పై భట్టి ఒకవైపు, రేవంత్ రెడ్డి మరొకవైపు సంతకం చేసి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించేందుకు విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచన చేయాలన్నారు. అమెరికాలో ఉద్యోగాన్ని సైతం వదిలేసి ప్రజలకు సేవ చేద్దామని వచ్చిన రాకేష్‌రెడ్డికి ఓటేసి ఆశీర్వదించాలన్నారు. ప్రత్యర్థి తీన్మార్ మల్లన్న గురించి సోషల్ మీడియాలో మోతమోగుతుందని అతని గురించి అంతగా చర్చించా ల్సిన అవసరం లేదన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరికీ రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందించారు. అనంతరం ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. మట్టి మాఫియా చెలరేగిపోతుందని, భవనాల నిర్మాణాల పర్మిషన్లు నిలిపివేస్తున్నారని, గతంలో ఎలా ఉందో.. ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి రాకేష్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి మాట్లాడుతూ.. నిరుద్యోగుల, ఉద్యోగుల, సంబంధ వర్గాల ప్రజల గొంతుకనై పని చేస్తానని, మండలి అంటే పెద్దల సభ అని ఇలాంటి పెద్దల సభలో మాయగాళ్లను పంపించవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్, రూ.4వేలు నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచారన్నారు. ఆనాడు కాంగ్రెస్ ,బీజేపీ వల్ల ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను కోల్పోయామని, 6గ్యారెంటీలలో ఒక్క బస్సు తప్పా అంతా తుస్సే అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ హైమావతి, సుధాకర్‌బాబు, శ్రీను, రఫీ.. బోనకల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, బందం శ్రీను, చేబ్రోలు మల్లిఖార్జున్, మోదుగుల నాగేశ్వరరావు, బానోత్ కొండ, బొమ్మెర రామ్మూర్తి, మెండితోక జయాకర్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలి



ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు



ఎమ్మెల్యే రాగమయికి పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న ఆడమ్స్

వైరా: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం వైరాలో ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన యాజమాన్య కమిటీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని, అవకాశాల కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందన్నా టరు. ప్రజా గొంతుకను శాసనమండలిలో వినిపించడానికి మల్లన్నను ఎమ్మెల్సీని చేద్దామన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రగమయి అన్నారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ తరుపున తేళ్లూరి ఆదయ్య (ఆడమ్స్) ఎమ్మెల్యే రాగమయికి 400 నోట్ పుస్తకాలు, పెన్నులను అందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పిన్నం జానికి రామారావు, సీహెచ్ కృష్ణప్రసాద్, బుజ్జీసాహెబ్, వెంకటేశ్వరరావు, విజయ్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, జి.రామచంద్రారెడ్డి, రామకృష్ణ, వీరభద్రం, రత్నాకర్, నర్సింహారావు, అబ్దుల్‌భాషా, రమేష్, వెంకటకృష్ణ, శిరీష, కిరణ్ రంజని, జిన్నతున్నీసా, అరుణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

వేంసూరు: మండలంలోని అడసర్లపాడులో మల్లన్నను గెలిపించాలని కోరుతూ.. కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, రావి సత్యనారాయణ, వెంకటేశ్వరెడ్డి, విఠల్ నాయకులు పాల్గొన్నారు.

గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



వైరా గ్రేట్ విజన్ నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న క్లబ్ బాధ్యులు

వైరా: వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా లయన్ తోటకూర శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా గంగవరపు కిషన్ రాయ్, కార్యదర్శిగా జాలా పుల్లారావు, కోశాధికారిగా ఉయ్యూరి రామకృష్ణలను ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, తాజా మాజీ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, ఆర్సీ లగడపాటి ప్రభాకర్‌రావు, ఎనమద్ది శ్రీను, బుచ్చిరామారావు, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం..

వైరా బోడేపూడి కాలనీకి చెందిన నిమ్మకాయల మానస కిడ్నీ వ్యాధితో బాధ పడుతుండగా విషయం తెలుసుకున్న వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ సుధాకర్, పీడీజీ డాక్టర్ కాపా మురళీ కృష్ణలు మానస వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు.

కారేపల్లి పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

కారేపల్లి: కారేపల్లి మండల పాస్టర్ల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. పోలంపల్లి ఆరాధన ప్రార్థన మందిరంలో కారేపల్లి మండల పాస్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథి కిషన్‌లాల్ రాజ్‌పుత్ సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫెలోషిప్ వ్యవస్థాపకుడు తన్నీరు మధుసూధన్‌రావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రేమ్‌సాగర్, విలియం కేరీ, గౌరవ అధ్యక్షుడిగా గాడ్సన్, ఉపాధ్యక్షుడిగా జయరాజు, ఉపేందర్, కోశాధికారిగా మోషే, గౌరవ సలహాదారులుగా శాలేమ్‌కుమార్, లివింగ్‌స్టన్, ప్రసాద్, సుదర్శన్ లను ఎన్నుకున్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

మధిర నియోజకవర్గంలో..



మధిర: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓలు



ముదిగొండ: వెంకటాపురం పంచాయతీలో అవగాహన కల్పిస్తున్న ఏఓ రాధ



వైరా: మాట్లాడుతున్న వైరా ఏడీఏ కరుణశ్రీ

మధిర/ముదిగొండ/ఎర్రుపాలెం/చింతకాని: డీలర్లు కానీ, ఇతరులు కానీ ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఈఓలు వంశీకృష్ణ, సింధూర్, రవితేజ, అమృత, నిఖిత, శిరీష, ప్రవల్లిక తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లవరం, ఆత్కూరు, ఖమ్మంపాడు, వంగవీడు, మాటూరు, నిధానపురం, ఇల్లూరు గ్రామాల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదే విధంగా ముదిగొండలోని మేడేపల్లి , వెంకటాపురం పంచయాతీలతో పాటు ఎర్రుపాలెం మండలలోని రేమిడిచర్ల, పెద్ద గోపవరం గ్రామాల్లో విత్తనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏఓలు రాధ, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. చింతకాని మండలంలోని నాగిలిగొండ, కొదుమూరు, వందనం గ్రామాల్లో నకిలీ విత్తనాలపై మధిర టెక్నికల్ వ్యవసాయాధికారి కాసర అనీల్‌కుమార్, ఏఓ పల్లెల నాగయ్య రైతులకు అవగాహన నిర్వహించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏఈఓలు ధాత్రి, జిష్ణు, బాలకృష్ణ, సుష్మ, కృష్ణకుమారి, శ్రీకాంత్, దుర్గాప్రసన్న, వ్యవసాయ విస్తర్ణాధికారులు శ్రీకాంత్, నవీన్, హరికృష్ణ, రజిత, గోపి, చంద్రకళ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైరా నియోజకవర్గంలో..

వైరా/ఏన్కూరు: నకిలి విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏడీఏ కరుణశ్రీ , ఏఓ నర్సింహారావు తెలిపారు. వైరా మండలంలోని సోమవరం, బ్రాహ్మణపల్లి, దాచాపురం, ఖానాపురం, ముసలిమడుగు, నారపనేనిపల్లి పంచాయతీలతో పాటు.. ఏన్కూరు మండలంలోని కాలని నాచారం, భగవాన్‌నాయక్ తండ గ్రామాల్లో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాల్లో గ్రామాల్లో విత్తనాలు విక్రయించే వారి వద్ద విత్తనాలు కొనవద్దన్నారు. అటువంటి వారు గ్రామాల్లో సంచరించినట్లయితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వైరాలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఓ పవన్‌కుమార్, ఏఈఓలు అశోక్, భాగ్యలహరి, రైతులు పాల్గొన్నారు.

తల్లాడ మండలంలో..

తల్లాడ: డీలర్లు కానీ, ఇతరులు కానీ ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ ఎండి.తాజుద్దీన్ అన్నారు. తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంలో శుక్రవారం జరిగిన విత్తన ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు గురుమూర్తి, శివకుమార్, త్రివేణి, నాగుల్‌మీరా, హసీనా, బేగం, నాగేశ్వర్‌రావు, సాయికుమార్, నరేష్ పాల్గన్నారు.